శ్రీయుత కార్య నిర్వహణ అధికారి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం భద్రాచలం వారికి.

భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారు వ్రాసి దాఖలు చేయు విజ్ఞప్తి.
అయ్యా.
భద్రాచలం రామాలయంలో ఆస్థాన పురోహితుని నియామకం గురించి తమ ప్రకటన చూసి నాము.
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ఆస్థాన పురోహితులు రిటైర్ అయి3మూడు సంవత్సరాలు దాటినదని, రామాలయంలో వశిష్ట సమానమైన ఆస్థాన పురోహితుని వెంటనే నియమించాలని తమకు, శ్రీయుత కమిషనర్ గారికి, దేవాదాయ శాఖా మాత్యులకు, అంతిమంగా ముఖ్యమంత్రి గారికి కూడా అనేక రూపాలలో విజ్ఞప్తి చేయడం జరిగింది.
ఇది ఇలా ఉండగా మత సంబంధమైన సుమారు 20 కి పైగా పోస్టులు నియామకం చేస్తున్నట్లు నెలరోజుల క్రితం తమరు ప్రకటన ఇచ్చి ఉన్నారు. ఈ ప్రకటనలో వైదిక బ్రాహ్మణులు నిర్వర్తించే అత్యంత ప్రధానమైన ఆస్థాన పురోహితుని పోస్ట్ గురించి తమరు ప్రస్తావించకపోవడంతో, మా నిరసనను కూడా తెలియపరచడం జరిగింది. ఈ విషయం గుర్తించి తమరు నూతనంగా ఇచ్చిన ప్రకటనలో ఆస్థాన పురోహితుని పోస్టును కేవలం పురోహితుని పోస్టుగా ప్రకటించడం సముచితంగా లేదు. మరియు భక్త రామదాసు గారి కాలం నుండి ఆస్థానపురోహితునిగా వైదిక బ్రాహ్మణులు బాధ్యతలు నిర్వర్తించేవారు. మాకు తెలిసి సుమారు 100 సంవత్సరాలుగా బ్రహ్మశ్రీ కోవూరు. విశ్వనాథ శాస్త్రి గారు, వజ్జల. రామచంద్రయ్య గారు, చల్లా. కోదండరామయ్య శర్మగారు, ఈ మధ్యనే 3 సంవత్సరాల క్రితం రిటైర్ అయిన చెన్నావజ్జల. వెంకటేశ్వర అవధాని గారు మొదలగు వైదిక బ్రాహ్మణులు ఆస్థాన పురోహితుని బాధ్యతలు నిర్వర్తించారు. కావున తమరు దయవుంచి వైదిక బ్రాహ్మణులకు చెందాల్సిన ఆస్థాన పురోహితుని పోస్టుకు వైదిక బ్రాహ్మణులను మాత్రమే ఎంపిక చేయవలసినదిగా కోరుతున్నాము.

నోట్.
సుమారు 50 ఏళ్లకు పూర్వం. నడిచే దైవం గా భక్తులచే పూజలందుకున్న జగద్గురుకంచి స్వామి వారు శ్రీ శ్రీ శ్రీ చంద్ర శేఖర సరస్వతి స్వామి వారి ఆధ్వర్యంలో భద్రాచలం రామాలయంలో జరిగిన కుంభాభిషేకంలో కూడా పైనఉదహరించిన పెద్దలు పాల్గొన్నారు.
ఇట్లు
భవదీయులు
రామావధుల.రవి కుమార్. అధ్యక్షులు

పవన్ కుమార్ శర్మ
ప్రధాన కార్యదర్శి.
సిరిపురపు. అశోక్ కుమార్ శర్మ
ఉపాధ్యక్షులు

దీని ప్రతులు
1. గౌ. శ్రీ. ముఖ్యమంత్రి గారికి
2. గౌ. శ్రీ. దేవాదాయ శాఖా మాత్యుల వారికి.
3. శ్రీయుత కమిషనర్ ఎండోమెంట్స్ వారికి పంపనైనది.
4. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి